క్లుప్తంగా

ఏఎస్పీ బండి పెద్దిరాజుకు సత్కారం



ఏఎస్పీ బండి పెద్దిరాజును సత్కరిస్తున్న దృశ్యం

వీరవాసరం: బంటుమిల్లి విద్యా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏఎస్పీ బండి పెద్దిరాజును ఘనంగా సత్కరించారు. సోమవారం స్థానికంగా జరిగిన ట్రస్టు సర్వసభ్య సమావేశంలో అధ్యక్షుడు వీరవల్లి నరసింహరావు మాట్లాడుతూ కానిస్టేబుల్ స్థాయి నుంచి ఏఎస్పీ స్థాయికి ఎదగడం సాధారణ విషయం కాదని, బంటుమిల్లి గ్రామానికే గర్వకారణమన్నారు. వ్యవస్థాపక అధ్యక్షుడు పంపన సాయిబాబు, కడలి సాయిబాబు, నక్కెళ్ల శ్రీరామచంద్రమూర్తి, భారతీ లక్ష్మి కుమారి పాల్గొన్నారు.

అన్ని దానాల్లో అన్నదానం మిన్న



అన్నసమారాధనను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం (ప్రకాశంచౌక్): అన్ని దానాల్లో అన్నదానం మహా గొప్పదని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా కొత్త బస్టాండ్ వద్ద ఉన్న వినాయక ఆలయం వద్ద సోమవారం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అన్నసమారాధన ప్రారంభించి మాట్లాడారు. వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వాహకులు పెద్దఎత్తున వేలాది మందికి అన్న సమారాధన నిర్వహించడం ఎంతో మంచి కార్యక్రమము అని అన్నారు.

గుమ్ములూరులో అన్నసమారాధన

ఆకివీడు: గుమ్ములూరులో గణేష్ ఉత్సవాల ముగింపు సందర్భంగా 32 రకాల వంటలతో సహపంక్తి భోజనాలు నిర్వహించారు. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 68 ఏళ్లుగా గ్రామంలో ఉత్సవాలను క్రమం తప్పక నిర్వహిస్తున్నట్లు కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు తెలిపారు.

కోర్టు ఆవరణలో స్వచ్ఛ భారత్



కోర్టు ఆవరణలో శుభ్రం చేస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు

సాక్షి, భీమవరం: భీమవరం న్యాయశాఖ, న్యాయవాదుల సంఘం సంయుక్త అధ్వర్యంలో సోమవారం పట్టణంలోని న్యాయస్థానాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని సీనియర్ సివిల్ జడ్జి బి.అప్పలస్వామి ప్రారంభించారు. న్యాయశాఖ సిబ్బంది, న్యాయవాదులు కోర్టు ఆవరణను శుభ్రం చేశారు. జడ్జి ఎ.సురేష్‌బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవీ రమణరావు, పి.రమేష్ బాబు, ఏఓ సీతారామరాజు పాల్గొన్నారు.

యువకుడికి తీవ్ర గాయాలు

వీరవాసరం: సెప్టిక్ ట్యాంక్ లారీ ఢీకొనడంతో ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై రమేష్ సోమవారం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రాయికుదురులో గొర్రెలు పెంపకందారుల గొర్రెలు మేపేందుకు యర్రవరం నుంచి వచ్చారు. రాత్రి గొంతేరు డ్రెయిన్ రహదారి పక్కన నిద్రించి ఉన్న నర్సు ఏడుకొండలును అదే రహదారిపై వెనుకకు వెళుతూ సెప్టిక్ ట్యాంక్ లారీ ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలైన ఏడుకొండలును పాలకొల్లు తరలించగా, మెరుగైన వైద్యం కోసం తణుకు తీసుకువెళ్లారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వాడవాడలా గాంధీజీ జయంతి



భీమవరం పార్టీ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

సాక్షి, భీమవరం: జాతిపిత మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాకారం దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. గాంధీజీ జయంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటి ముంగిటకు తీసుకువచ్చేందుకు వైఎస్ జగన్ ప్రభుత్వం వలంటీర్, గ్రామ సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే అన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, జెడ్పీటీసీ కాండ్రేగుల నర్సింహారావు, ఎంపీపీ పేరిచర్ల విజయనర్సింహారాజు, వైఎస్సార్‌సీపీ నరసాపురం పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం

భీమవరం(ప్రకాశం చౌక్): మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గాంధీజీ జయంతి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పారిశుద్ధ్య కార్మికులను సత్కరించి వారిని అభినందించారు. ఏఎంసీ చైర్మన్ కొటిపల్లి బాబు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గాంధీజీ చిత్రపటానికి ఎస్పీ నివాళి

సాక్షి, భీమవరం: స్వాతంత్ర సమరంలో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా జాతి ఐక్యతకు మహాత్మాగాంధీ చేసిన సేవలు మరవలేనివని ఎస్పీ యు.రవిప్రకాష్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి ఎస్పీ పూలమాల వేసి నివాళులర్పించారు. అడిషనల్ ఎస్పీ ఏవీ సుబ్బరాజు, డీఎస్పీ ఏఆర్ సత్యనారాయణ, ఆర్ఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్‌లో..

సాక్షి, భీమవరం: భీమవరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ కార్యాలయంలో సోమవారం గాంధీ జయంతి నిర్వహించారు. డీఆర్‌డీఏ పీడీ వేణుగోపాల్ చేతుల మీదుగా ఖాతాదారులకు రుణమంజూరు పత్రాలను అందజేశారు. బ్యాంక్ ఆర్ఎం పి.సంగీతకుమారి, డిప్యూటీ రీజనల్ మేనేజర్ వెంకటేశ్వరరావు, దివాకర్, ఇన్‌చార్జ్ రమణ పాల్గొన్నారు.

గాంధీజీకి ఘన నివాళులు

వీరవాసరం: గాంధీజీ జయంతి సందర్భంగా సోమవారం మండలంలోని గ్రామాల్లో గాంధీజీ విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఎస్సై పి.రమేష్, చికిలే మంగతాయారు, గెడ్డం భారతి, సైదు శ్రీనివాసరావు, వీరవల్లి శ్రీనివాసరావు, నల్లమిల్లి వేణుక, షేక్ సత్తార్ సాహెబ్ పాల్గొన్నారు.

శృంగవృక్షంలో..

పాలకోడేరు: గాంధీజీ జయంతి సందర్భంగా సోమవారం శృంగవృక్షం పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులను పాలక వర్గం సన్మానించింది. సర్పంచ్ జంగం సూరిబాబు, ఉప సర్పంచ్ ఆనందరాజు పాల్గొన్నారు. జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులు పొన్నమండల బాలకృష్ణ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో గాంధీజీ జయంతి నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఏఎస్సై రమేష్ పాల్గొన్నారు

గాంధీజీ విగ్రహం ఆవిష్కరణ

కాళ్ల: బొండాడ పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శ్రీ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోపల్లె, వేంపాడు శాఖల ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహాన్ని ఎంఈవో గాదిరాజు కనకరాజు సోమవారం ఆవిష్కరించారు. మల్లిపట్ల భాస్కరరావు, హెచ్ఎం దూడే సత్యనారాయణ పాల్గొన్నారు.

గాంధీ మార్గాన్ని ఆచరిస్తే నేరప్రవృత్తి దూరం

సాక్షి, భీమవరం: గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరిస్తే నేర ప్రవృత్తి తగ్గుతుందని భీమవరం సీనియర్ సివిల్ జడ్జి బి.అప్పలస్వామి అన్నారు. సోమవారం గాంధీజీ జయంతి, ఖైదీల సంక్షేమ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ఉప కారాగారంలో జైలు పర్యవేక్షణాధికారి డి.వెంకటగిరి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ.సురేష్ బాబు మాట్లాడుతూ చెడు వ్యసనాలను విడనాడి సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. అనంతరం ఖైదీలకు పండ్లు పంపిణీ చేశారు. డీఎస్పీ బండారు శ్రీనాథ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంవీ రమణరావు పాల్గొన్నారు.

గాంధేయ మార్గంలో పయనించాలి

భీమవరం అర్బన్: జాతిపిత మహాత్మా గాంధీజీ చూపిన శాంతి, అహింస మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో కె. వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

పారిశుద్ధ్య, సచివాలయ సిబ్బందికి సత్కారం

ఆకివీడు: చెరుకుమిల్లి సచివాలయంలో సోమవారం పారిశుద్ధ్య కార్మికులకు, సచివాలయ సిబ్బందిని సొసైటీ మాజీ అధ్యక్షులు దాట్ల చిట్టిసుబ్బరాజు సత్కరించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు సైదాల సూర్యనారాయణ, పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాల బాటలో సీఎం జగన్

ఆకివీడు: గాంధీజీ ఆశయాలను సాధించే దిశగా సీఎం వైఎస్ జగన్ పాలన చేస్తున్నారని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి అన్నారు. నగర పంచాయతీ కార్యాలయంలో సోమవారం గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ చైర్మన్ పుప్పాల పండు, కౌన్సిలర్ దొడ్డి జగదీష్ పాల్గొన్నారు.

గాంధీజీ మార్గం అనుసరణీయం

భీమవరం (ప్రకాశంచౌక్): గాంధీజీ స్ఫూర్తితో యువత ముందడుగు వేయాలని జేసీ ఎస్.రామ్ సుందర్‌రెడ్డి అన్నారు. గాంధీజీ జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లో గాంధీజీ, బీఆర్ అంబేడ్కర్, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు .జేసీ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కానాల సంగీత్ మాధుర్, కలెక్టరేట్ ఏవో వైకేవీ అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, కలెక్టరేట్ ఏఓ వైకేవీ అప్పారావు, అధికారులు పాల్గొన్నారు.



పారిశుద్ధ్య కార్మికులను సత్కరించిన ఎమ్మెల్యే



ఖైదీలకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



ఆకివీడులో నివాళులర్పిస్తున్న జామి హైమావతి



మాట్లాడుతున్న ఎస్పీ యు.రవిప్రకాష్



గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన దృశ్యం



యూనియన్ బ్యాంక్‌లో గాంధీ జయంతి దృశ్యం

నేడు పెదపుల్లేరులో జగనన్న ఆరోగ్య సురక్ష

ఉండి: ప్రజారోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం ఉండి మండలం పెదపుల్లేరు గ్రామంలో నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తెలిపారు. ఎంపీపీ స్కూల్ వద్ద ఉదయం 10 గంటల నుంచి నిర్వహించే ఈ కార్యక్రమాన్ని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ప్రత్యేక వైద్యుల పర్యవేక్షణలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మంత్రి కారుమూరికి శుభాకాంక్షలు తెలిపిన నేతలు

కాళ్ల: రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఆయన తనయుడు కారుమూరి సునీల్‌కుమార్‌కు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, టీడీపీ బోర్డు మాజీ సభ్యులు గోకరాజు రామరాజు సోమవారం మంత్రి నివాసంలో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



కారుమూరికి శుభాకాంక్షలు తెలుపుతున్న పీవీఎల్